సాక్షి
చిత్తూరు
గురువారం । 10 । జూలై । 2025


బంగారుపాళెం వద్ద మామిడి కాయలు చేతబట్టి మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న రైతులు, అభిమానులు

న్యూస్‌రీల్

పోలీసుల ఓవర్‌యాక్షన్!


మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడతో వాగ్వాదం

పలమనేరు: పోలీసులు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బంగారుపాళెం పర్యటనలో ఎక్కడాలేని ఆంక్షలు పెట్టి ఓవర్‌యాక్షన్ చేశారు. పలమనేరు వైపు నుంచి ద్విచక్ర వాహనాలను సైతం పంపకుండా పట్టణ సమీపంలోని గాంధీనగర్ వద్ద అడ్డుకున్నారు. ఇదే సమయంలో అక్కడికి చేరుకున్న పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ వాహనాన్ని ఆపారు. ఆపై మాజీ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా దురుసుగా మాట్లాడడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఆపై అక్కడున్న వారిని పోలీసులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటకు పంపారు.

పోలీసుల జులుం


లాఠీలతో జనాన్ని తరుముతున్న పోలీసులు

పలమనేరు, కుప్పం, పుంగనూరు ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు బంగారుపాళెం ఫ్లైవైర్ నుంచి కాలినడకన వెళ్తుండగా అక్కడున్న పోలీసులు జనంపై లాఠీలతో విరుచుకుపడ్డారు. వైఎస్సార్‌సీపీ నేతలు సర్దిచెబుతున్నా లెక్కచేయలేదు. ఒకానొక సందర్భంలో పోలీసులపై ప్రజలు తిరగబడాల్సి వచ్చింది. ఎటూ చూసినా జనాన్ని చూసిన పోలీసులు శత్రువులును చూసినట్టుగా అడ్డుకోవడం విమర్శలకు తావిచ్చింది. పోలీసుల కవ్వింపుల కారణంగానే ప్రజలు మరింత ఆగ్రహానికి గురయ్యారు.

బైక్‌ల తాళాలు లాక్కునీ..

రోడ్డుపై బైకులో వస్తున్న వందలాది మందిని పోలీసులు అడ్డుకున్నారు. తాము స్థానికులమని చెబుతున్నా ఎవ్వరూ పట్టించుకోలేదు. వారి బైక్ కీలను లాక్కొన్నారు. దీంతో జనం ఆగ్రహానికి గురయ్యారు. వైఎస్ జగన్ పర్యటక ముగిశాక సైతం మార్కెట్ నుంచి జనం బయటకు వెళ్లకుండా పోలీసులు గేట్లను వేసేశారు. దీంతో భయపడిన జనం గోడలు, గేట్లు దూకి బయటకు వెళ్లాల్సి వచ్చింది.

సీఎం.. డౌన్‌డౌన్


మార్కెట్ గేటు ఎక్కి లోపలికి వెళుతున్న అభిమానులు

కాణిపాకం: బంగారుపాళెం మామిడి కాయల మార్కెట్ గేటు ఎదుట బుధవారం ఉదయం 10.30గంటల ప్రాంతంలో రైతులు, జగనన్న అభిమానులు రెండో గేటు ఎదుట ఆగ్రహానికి గురయ్యారు. లోపాలికి పంపాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పట్టించుకోని పోలీసులతో విసిగిపోయిన వారు సీఎం డౌన్..సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు మిన్నంటించారు. ఆపై ఒక్కసారిగా వారంతా మొదటి గేటులో నుంచి మార్కెట్ లోపలకి దూసుకొచ్చారు. కొందరు మార్కెట్ ప్రహరీ గోడను ఎక్కి లోపలికి తరలివచ్చారు.

చిన్నారి పులకింత

కాణిపాకం: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పర్యటనలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించినా వైఎస్సార్‌సీపీ నాయకులు, రైతులు, స్థానికులతో పాటు వృద్ధులు, చిన్నారులు కూడా వైఎస్ జగన్‌ను చూసేందుకు తరలి వచ్చారు. అందులో భాగంగా ఓ (చిత్తూరుకు చెందిన హోమ శైలుషా 7వ తరగతి) చిన్నారి తన భామతో కలిసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు రోడ్డుపై వేచి ఉంది. వీరిని గమనించిన జగన్‌మోహన్‌రెడ్డి తన కాన్వాయ్‌ని ఆపి వారిని దగ్గరకు పిలిచారు. ఆప్యాయంగా పలకరించారు. దీంతో వారిద్దరూ ఆనందంలో మునిగితేలారు.



ఆంక్షలు దాటిన అభిమానం!


మామిడికి మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

అలవి కాని ఆంక్షలు.. అడుగడుగునా అడ్డంకులు.. జననేత అభిమానులెవ్వరూ బంగారుపాళెం వెళ్లకుండా ఖాకీల కుయుక్తులు.. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు. బస్సుల్లోనూ ముమ్మరంగా తనిఖీలు.. రోడ్లపై రాత్రికిరాత్రే వెలిసిన బారికేడ్లు.. ద్విచక్ర వాహనదారులకూ తప్పని తిప్పలు.. పాద చారులకూ తీవ్ర ఇక్కట్లు.. ఊర్లకెళ్లే అక్కచెల్లెమ్మలకు అవమానాలు.. రైతులు కనిపిస్తే చెలరేగిపోయిన పోలీసులు.. అధికార అండతో లాఠీలు ఝళిపించిన రక్షక భటులు.. తలలు పగులగొట్టి రక్తగాయాలు.. ఇదీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బంగారుపాళెం పర్యటనలో కనిపించిన దృశ్యాలు. ధర లేక దగాపడ్డ మామిడి రైతులకు అండగా నిలిచేందుకు విచ్చేసిన వైఎస్సార్‌సీపీ అధినేతను అడ్డుకునేందుకు కూటమి నేతలు కుతంత్రాలు పన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ఆంక్షల చట్రానికి తెరలేపారు. హెలీప్యాడ్ నుంచి బంగారుపాళెం మార్కెట్ యార్డు వరకు అభిమానులెవ్వరూ లేకుండా చేయాలని పన్నాగం పన్నారు. కానీ వారి కుట్రలు భగ్నం చేస్తూ రైతులు సునామీలా దూసుకొచ్చారు. ఆంక్షల కంచెను అధిగమించి పోటెత్తారు. కొండలు, గుట్టలు దాటుకుని జననేతను చూసి మురిసిపోయారు. తమకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

బంగారుపాళెంలో జన సునామీ

- కూటమి కుయుక్తులు.. ఆంక్షల కంచె పటాపంచలు
- అభిమాన నేతను చూసి మురిసిపోయిన అక్కచెల్లెమ్మలు
- మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటన విజయవంతం


అశేష జనవాహిని మధ్య బంగారుపాళెం మామిడికాయల మార్కెట్ యార్డుకు తరలివస్తున్న వైఎస్.జగన్

చిత్తూరు అర్బన్/ కాణిపాకం/ పలమనేరు/ బంగారుపాళెం: ఒకే ఒక వ్యక్తిని అడ్డుకోవడానికి వందలాది మంది ఖాకీలు. కానీ వేలాది మంది అభిమానం ముందు ఎవ్వరూ నిలబడలేకపోయారు. చివరకు ఏ సంబంధం లేని సామాన్యులను సైతం అడ్డుకున్నారు. అడగుడగునా ఆంక్షల చట్రం విధించినా ఏ మాత్రం అవి పనిచేయ లేదు. మామిడి రైతులను పరామర్శించడానికి బుధవారం బంగారుపాళెంకు వచ్చిన మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన దిగ్విజయంగా ముగిసింది.

రెడ్‌జోన్‌గా బంగారుపాళెం

వాహనాల్లో బంగారుపాళెంకు వెళుతున్న పలువురు నాయకులను మహాసముద్రం టోల్‌గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. పార్టీ నేతలందర్నీ అదుపులోకి తీసుకుని చిత్తూరులోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రానికి తరలించారు. అసలు ఏ బస్సు కూడా బంగారుపాళెం లోపలకు వెళ్లకూడదని, జాతీయ రహదారి మీదుగా కూడా వెళ్లకూడదని హుకూం జారీ చేశారు. బంగారుపాళెం బస్సు టికెట్లే ఇవ్వలేదు. పలమనేరు టికెట్టు కొనుక్కున్న ప్రయాణికులు హైవేల వైపు దిగి కిలో మీటర్ల కొద్దీ నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మహాసముద్రం టోల్ గేటు వద్ద బస్సుల్లోకి ఎక్కిన పోలీసులు ఎవరైనా బంగారుపాళెంకు వెళుతున్నారా..? అని అడుగుతూ.. వెళుతున్నామంటే ప్రయాణికులను సైతం అదుపులోకి తీసుకున్నారు. టోల్ గేటు వద్ద దించేశారు.

పలుచోట్ల లాఠీ చార్జ్

వైఎస్.జగన్‌ను చూడడానికి పలుచోట్ల ప్రజలు రోడ్లకు ఇరువైపులా నిలబడ్డారు. వీళ్లను తరమివేయడానికి పోలీసులు గట్టిగానే ప్రయత్నించారు. చాలా చోట్ల ప్రజలు పోలీసుల మాటల్ని లెక్కచేయకపోవడంతో లాఠీలతో చావ బాదారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, సామాన్యులు సైతం గాయపడ్డారు. మరికొన్ని చోట్ల ప్రజల్ని నెట్టేయడంతో తోపులాటకు కింద పడిపోయారు.

నాయకులపై జులుం

వైఎస్సార్‌సీపీ నాయకులపై చాలా చోట్ల పోలీసులు జులుం ప్రదర్శించారు. మాజీ ఎంపీ రెడ్డెప్ప, మాజీ ఎమ్మెల్యేలు డా.సునీల్, వెంకటేగౌడ, చిత్తూరు సమన్వయకర్త విజయానందరెడ్డి తమ కార్యకర్తలతో హెలిప్యాడ్ వద్దకు వెళుతుంటే పోలీసులు అడ్డుకున్నారు. తాను మాజీ ఎంపీ అని రెడ్డెప్ప చెబుతున్నా పట్టించుకోలేదు. దీంతో కొద్దిసేపు పోలీసులకు, వైఎస్సార్‌సీపీ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కార్యక్రమంలో మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, ఆర్కే రోజా, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి, తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, మాజీ ఎంపీ రెడ్డెప్ప, మాజీ ఎమ్మెల్యేలు సునీల్‌కుమార్, వెంకటగౌడ్, బియ్యపు మధుసూదన్ రెడ్డి, నియోజవర్గ సమన్వయకర్తలు విజయానంద రెడ్డి, భూమన అభినయరెడ్డి, కృపాలక్ష్మి, ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీ జిల్లా నేతల సమాలోచనలు

బంగారుపాళెంలో జగన్ జాతర

మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన జన జాతరను తలపించింది. బంగారుపాళెం చుట్టూ పోలీసులు విధించిన ఆంక్షలు పటాపంచలయ్యాయి. పోలీసుల అడ్డగింతలు, నోటీసులతో జనం ఉలిక్కిపడ్డారని అధికార పక్షం, అధికారులు అనుకున్నారు. మార్కెట్ ప్రాంగంణం, రోడ్డు మార్గంలో జనం పలుచగా ఉన్నారని తెగ సంబరపడ్డారు. ఆ తర్వాత ప్రజలు భారీ స్థాయిలో తరలివచ్చారు. వీరి రాకతో మార్కెట్ ప్రాంతమంతా నిండిపోయింది.

కర్ణాటక సరిహద్దు నుంచి ఆంక్షలు

బంగారుపాళెంకు జనం వెళ్లకుండా పోలీసులు కర్ణాటక సరిహద్దుల్లోని గంగవరం మండలం, కుప్పం ప్రాంతంలో వీకోట, బైరెడ్డిపల్లి, జాతీయ రహదారిలో గాంధీనగర్ వద్ద భారీగా మోహరించారు. బంగారుపాళెంకు వెళ్లే గ్రామీణ రహదారులను సైతం పోలీసులు దిగ్బంధం చేశారు.


జగన్‌కు స్వాగతం పలుకుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి


స్వాగతం పలుకుతున్న భూమన కరుణాకరరెడ్డి


జగన్‌తో భూమన అభినయ్


స్వాగతం పలుకుతున్న విజయానందరెడ్డి


స్వాగతం పలుకుతున్న హరిప్రసాద్‌రెడ్డి


ఉప్పొంగిన అభిమానం


రోడ్డుకిరువైపులా క్యూకట్టిన అభిమానులు


ఈల వేసి.. గోలచేసి!


ఆంక్షలతో ఆగ్రహించిన అధినేత వైఎస్.జగన్, ఇతర నేతలు


నువ్వే రావాలి అన్నా!


జై జగనన్నా!


విచక్షణారహితంగా లాఠీచార్జ్


ఎక్కడికక్కడ కట్టడి


మహిళలనీ చూడకుండా..!


అడుగడుగునా ఆంక్షలు


మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్‌ను అడ్డుకుంటున్న పోలీసులు


పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డిని అడ్డుకుంటున్న పోలీసులు

క్లుప్తంగా

100 శాతం ఆన్‌లైన్ హాజరు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, టీచర్లు 100 శాతం ఆన్‌లైన్ హాజరు నమోదు చేశారని డీఈవో వరలక్ష్మి వెల్లడించారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 100 శాతం విద్యార్థులు, టీచర్లు హాజరు నమోదు కావడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.

ఆగని ఏనుగుల దాడులు



పాతపేటలోని సుబ్రమణ్యం పొలంలో ధ్వంసమైన కొబ్బరి చెట్లు

పులిచెర్ల(కల్లూరు): మండంలో ఏనుగుల దాడులు ఆగడం లేదు. బుధవారం తెల్లవారు జామున మండలంలోని పాతపేటలో పంట పొలాలపై పడి నాశనం చేశాయి. గ్రామానికి చెందిన రైతులు సుబ్రమణ్యం, శ్రీరాములు, రామ్మూర్తి, వెంకటాచలం, కుప్పయ్య పొలాల్లో మామిడి కొమ్మలు, కొబ్బరి, అరటి చెట్లను విరిచేశాయి. ఏనుగుల కట్టడికి అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

నేడు మెగా పీటీఎం 2.0

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ నెల 10వ తేదీన మెగా పీటీఎం 2.0 (పేరెంట్స్, టీచర్స్ కమిటీ) సమావేశం నిర్వహించనున్నారు. దీనికి విద్యాశాఖ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 2,437 ప్రభుత్వ పాఠశాలలు, 506 ప్రైవేట్ పాఠశాలలు, 50 జూనియర్ కళాశాలల్లో మెగా పీటీఎం నిర్వహించనున్నారు. పాఠశాలలు, కళాశాలల్లోని 2,26,734 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొంటారని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. జిల్లాకు పంపిణీ చేసిన 76,448 గ్రీన్ పాస్‌పోర్టులను విద్యార్థులకు అందజేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా మెగా పీటీఎంను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో వరలక్ష్మి, సమగ్రశిక్ష శాఖ ఏపీసీ వెంకటరమణ వెల్లడించారు.

కడా అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



మీడియాతో మాట్లాడుతున్న కడా పీడీ వికాస్ మర్మత్

కుప్పం: సింగపూర్‌కు చెందిన ఓ సంస్థ ద్వారా కుప్పం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కడా) అభివృద్ధి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు కడా పీడీ వికాస్ మర్మత్ తెలిపారు. కడా ప్రాంగణంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కుప్పం మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధికి సింగపూర్ బృందం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ప్రస్తుతం కడా పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో పెండింగ్ ఉన్న రూ.13 కోట్లనష్ట పరిహారాన్ని రూ.25 కోట్లకు పెంచి బాధితులకు అందిస్తున్నట్లు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి నుంచి కుప్పం మీదుగా పలమనేరు ఫోర్ వే లైన్లు రోడ్డు పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు.

వైఎస్సార్‌సీపీలో నియామకాలు

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ ఉమ్మడి జిల్లా అనుబంధ విభాగాల్లో పలువురిని పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం వివరాలను ప్రకటించింది. మహిళ విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలుగా చిత్తూరుకు చెందిన హరీషారెడ్డి, జీడీనెల్లూరు నుంచి జ్ఞానమ్మ, పూతలపట్టు నుంచి భారతిమధుకుమార్, తిరుపతి నుంచి నైనూరు మధుబాల, చంద్రగిరి నుంచి వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా పుంగనూరు నుంచి జయసుధ, తిరుపతి నుంచి మునీశ్వరి, కుప్పం నుంచి కాంతమ్మ, కార్యదర్శులుగా పుంగనూరు నుంచి ప్రతిభ భారతి, శ్రీలత, జీడీనెల్లూరు నుంచి అనితరెడ్డి, చిత్తూరు నుంచి భాగ్యలక్ష్మి, తిరుపతి నుంచి షర్మిల, రెడ్డిరాణి, ఈసీ మెంబర్లుగా పలమనేరు నుంచి గౌరమ్మ, జమీలా, చిత్తూరు నుంచి కవిత, సత్యవేడు నుంచి కవిత, వెంకటమ్మ, శ్రీకాళహస్తి నుంచి వేలూరు జయశ్రీ,, నగరి నుంచి మంజుల రెడ్డి, సత్యవేడు నుంచి దీప, చంద్రగిరి నుంచి గౌతమి, దీపశ్రీ, తిరుపతి నుంచి కవితమ్మ, పుంగనూరు నుంచి ఉష, జీడీనెల్లూరు నుంచి నీలమ్మ, కుప్పం నుంచి అశ్విని, పూతలపట్టు నుంచి లీలజ, దీప్తిరెడ్డి, లతను నియమించారు.

అంగన్‌వాడీ

అంగన్‌వాడీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా చంద్రగిరి నుంచి హసీన, ప్రధాన కార్యదర్శులుగా తిరుపతి నుంచి చిత్తూరు పుష్పలతయాదవ్, జీడీనెల్లూరు నుంచి రమాదేవి, మీనాకుమారి, శ్రీకాళహస్తి నుంచి దేవిక, కార్యదర్శులుగా తిరుపతి నుంచి మునిలక్ష్మి, పద్మ, జీడీనెల్లూరు నుంచి అరుణ, శ్రీకాళహస్తి నుంచి వనజ, రమా, పూతలపట్టు నుంచి భారతి, ఈసీ మెంబర్లుగా తిరుపతి నుంచి మస్తానమ్మ, రాణెమ్మ, చిత్తూరు నుంచి శాంతి, భారతి, షకీరా, చంద్రగిరి నుంచి బాలసర్వసతి, లక్ష్మి, ఇంద్ర, జీడీనెల్లూరు నుంచి సుమతి, కుప్పం నుంచి నాగమ్మ, మాధవి, వరలక్ష్మి, సత్యవేడు నుంచి స్వప్న నియమితులయ్యారు.

బీసీసెల్

బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నగరి నుంచి పరంధామయాదవ్, తిరుపతి నుంచి బీ.అరుణ్‌యాదవ్, పుంగనూరు నుంచి వెంకటరమణ, కుప్పం నుంచి రాజా, ప్రధాన కార్యదర్శులుగా చిత్తూరు నుంచి నవీన్‌యాదవ్, నగరి నుంచి భాస్కర్‌యాదవ్, పుంగనూరు నుంచి ఎన్.నరసింహులు, జీడీనెల్లూరు నుంచి వేణుబోయడు, తిరుపతి నుంచి దామోదారం, పూతలపట్టు నుంచి యోగమూర్తి, కుప్పం నుంచి రమేష్, చంద్రగిరి నుంచి రాజేష్, తిరుపతి నుంచి టీ.మహేష్, కార్యదర్శులుగా చిత్తూరు నుంచి చంద్ర, నగరి నుంచి కార్తికేయన్, పలమనేరు నుంచి ప్రకాష్, పుంగనూరు నుంచి వెంకట్‌రెడ్డి, వెంకటేష్, జయచంద్ర, జీడీనెల్లూరు నుంచి విజ్వేల్ రెడ్డి, మునిరాజా, వై.మురళీయాదవ్ ఉన్నారు.

ఎస్టీ సెల్

జిల్లా ఉపాధ్యక్షులుగా చంద్రగి నుంచి రత్నమ్మ, ప్రధాన కార్యదర్శులుగా తిరుపతి నుంచి వై.వెంకటరమణ, జీడీనెల్లూరు నుంచి మార్కొండేయులు, కార్యదర్శులుగా తిరుపతి నుంచి ఎం.నవీన్‌కుమార్, జీడీనెల్లూరు నుంచి చిరంజీవి, పలమనేరు నుంచి చంద్రయ్య, కుప్పం నుంచి చంద్రశేఖర్‌నాయక్, ఈసీ మెంబర్లుగా తిరుపతి నుంచి జయమ్మ, చిత్తూరు నుంచి రాము, పలమనేరు నుంచి గోవిందు, పుంగనూరు నుంచి బసవరాజు,లోకనాథ్, చంద్రగిరి నుంచి వెంకటరమణనాయక్, చెంచయ్య, సత్యవేడు నుంచి కలివెలయ్య, యెల్లయ్య, వెంకటేశులు, శ్రీకాళహస్తి నుంచి భారతి, మనోహర్, చంద్రను నియమించారు.

క్రిస్టియన్ మైనారిటీ సెల్

జిల్లా ప్రధాన కార్యదర్శులుగా జీడీనెల్లూరుకు చెందిన యేసురత్నం, తిరుపతి నుంచి రాజేశ్వరి, చంద్రగిరి నుంచి ఉమాపతి, కార్యదర్శులగా జీడీనెల్లూరు నుంచి ఆశీర్వాదం, నగరి నుంచి రవి, తిరుపతి నుంచి ఎస్.మురళీ, సత్యవేడు నుంచి మాణిక్యం, జేమ్స్, పుంగనూరు నుంచి శ్రీరాములు, చిత్తూరు నుంచి దీనదయాలన్, కుప్పం నుంచి శ్రీరాములు, చంద్రగిరి నుంచి ఎస్.జి.జాన్‌ను నియమించారు.

కల్చరల్ విభాగం

జిల్లా ఉపాధ్యక్షుడుగా తిరుపతి నుంచి కే.కేశవులు, ప్రధాన కార్యదర్శులుగా తిరుపతి నుంచి ఎ.రాఘవ నాయుడు, జీడీనెల్లూరు నుంచి దామోదర్, చిత్తూరు నుంచి బిందు, నగరి నుంచి మురళీరెడ్డి, చంద్రగిరి నుంచి గురుశంకర్, కార్యదర్శులుగా తిరుపతి నుంచి కృపావతి, జీడీనెల్లూరు నుంచి మోహన్, చిత్తూరు నుంచి సల్మా, పలమనేరు నుంచి శ్రీనివాసులు, నగరి నుంచి నారాయణరెడ్డి, కుప్పం నుంచి జయప్రకాష్, ఈసీ మెంబర్లుగా నగరి నుంచి షణ్ముగం, సుబ్రమణ్యం, జీడీనెల్లూరు నుంచి శేషాద్రి, పలమనేరు నుంచి మునిరాజు, చంద్రగిరి నుంచి ఓ.బాలరామ్‌రెడ్డి, వీరనారాయణ రెడ్డి, ఈశ్వరయ్య, కుప్పం నుంచి రామ్మూర్తిజోని, వెంకటేష్, సత్యవేడు నుంచి సూరిబాబురెడ్డి, పళనిలు ఉన్నారు.



బూత్‌కమిటీ

ఉపాధ్యక్షులుగా రాంగణేష్(చిత్తూరు)ఎస్.యోగం జనేయరెడ్డి(తిరుపతి), ప్రధాన కార్యదర్శులుగా శివాజీ (జీడీనెల్లూరు), యువన్(చిత్తూరు), ఎస్.హరిప్రసాద్‌రెడ్డి(తిరుపతి). రామకృష్ణంరాజు(నగరి), ప్రకాష్(శ్రీకాళహస్తి), కార్యదర్శులుగా మణి(పలమనేరు), లోకేష్‌రెడ్డి(జీడీనెల్లూరు), మురళీకృష్ణనాయుడు (నగరి), కే.ధనంజయులు(తిరుపతి), రామకృష్ణ(కుప్పం) గుణశేఖర్‌రెడ్డి(చంద్రగిరి), మధుమోహన్‌రెడ్డి (శ్రీకాళహస్తి), ఈసీ మెంబర్లుగా రెడ్డప్ప, సాయికుమార్, నీల, సుబ్రమణ్యం, రామచంద్రారెడ్డి, రవి, ప్రకాష్, అజయ్‌కుమార్, షేక్ గపూర్, దయాకర్, భూపతిలు ఉన్నారు.

ఎంప్లాయీస్, పెన్షనర్ల విభాగం

ప్రధాన కార్యదర్శులుగా డీ.నారాయణరెడ్డి (తిరుపతి), దొరస్వామి (జీడీనెల్లూరు), కార్యదర్శులుగా కనికిరెడ్డి (తిరుపతి), సింగరం (నగరి), అపంరాజు (జీడీనెల్లూరు), బాలరామిరెడ్డి (తిరుపతి), ఈసీ మెంబర్‌గడా నీలకంఠం (తిరుపతి)లు ఉన్నారు.

గ్రీవెన్స్ విభాగం కమిటీ

జిల్లా ఉపాధ్యక్షుడిగా గంగప్ప(కుప్పం), ప్రధాన కార్యదర్శులుగా గిరిధర్‌రెడ్డి (జీడీనెల్లూరు), దశరాధరెడ్డి(నగరి), విజయ్‌భాస్కర్‌రెడ్డి(పుంగనూరు), ఎం.నాగేశ్వరరావు(తిరుపతి),కార్యదర్శులుగా దేవరాజులు(పలమనేరు), జగదీష్‌రెడ్డి(జీడీనెల్లూరు), కుమార్‌రెడ్డి, గురువయ్య (నగరి), కుమార్ నాయుడు(పుంగనూరు), పీ.దుర్గా, మనోహర్‌రెడ్డి(తిరుపతి), మణి(కుప్పం)ఈసీ 19 మందిని ఎంపిక చేశారు.

ఇంటలెక్చువల్

జిల్లా ప్రధాన కార్యదర్శులుగా మోహన్(జీడీనెల్లూరు), చెంగాల్‌రాజు(తిరుపతి), వెంకట్‌రెడ్డి(చంద్రగిరి), కార్యదర్శులుగా అరవింద్(చిత్తూరు), పెరిస్వామిరెడ్డి(జీడీనెల్లూరు), వీరభద్ర(పలమనేరు), రామకృష్ణ(పుంగనూరు), ఫరీద్‌సాహెబ్(తిరుపతి), మనోహర్‌రెడ్డి(కుప్పం), వజ్రవేలు(సత్యవేడు), ఈసీ మెంబర్లుగా 12 మందిని ఎంపిక చేశారు.

ఐటీవిభాగం

జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రవీన్‌కుమార్‌రెడ్డి(చిత్తూరు), లతీష్‌రెడ్డి(చంద్రగిరి), ప్రధాన కార్యదర్శులుగా లక్ష్మిదీపక్‌వేమూరి, నిశాంత్ కసిరెడ్డి(తిరుపతి), శంకర్‌రెడ్డి(పుంగనూరు), శివకుమార్‌రెడ్డి(శ్రీకాళహస్తి), ప్రకాష్‌రెడ్డి(నగరి), కార్యదర్శులుగా రెడ్డిసాయి(చిత్తూరు), వెంకనసాయిచంద్(తిరుపతి), లోకేష్‌రెడ్డి వేపంజేరి(జీడీనెల్లూరు), పవన్ కుమార్(శ్రీకాళహస్తి), ఇంద్రేష్(పలమనేరు), హేమంత్(చంద్రగిరి), పెనుమూరు అమర్నాథ్‌రెడ్డి(పుంగనూరు), ఈసీ మెంబర్లుగా 23 మందిని ఎంపిక చేశారు.

లీగల్ సెల్

జిల్లా ఉపాధ్యక్షులుగా రవీంద్రనాథ్‌రెడ్డి(తిరుపతి), పీ.సుధాకర్‌రెడ్డి(చంద్రగిరి), ప్రధాన కార్యదర్శులుగా మహదేవ్(తిరుపతి), హరిబాబు(జీడీనెల్లూరు), ఉదయభాను(నగరి), కార్యదర్శులుగా బాలాజీ(తిరుపతి), జయచంద్రరెడ్డి(జీడీనెల్లూరు), భాస్కర్‌రెడ్డి(పలమనేరు), సతీష్, సుజాత(సత్యవేడు), తులసీరామ్ (శ్రీకాళహస్తి), ఈసీ మెంబర్లుగా ఏడుగురిని నియమించారు.

మున్సిపల్ విభాగం

జిల్లా ఉపాధ్యక్షులుగా ఏ.రాధరెడ్డి(తిరుపతి), ప్రధాన కార్యదర్శులుగా కే.ఆంజనేయులు(తిరుపతి), వెంకటేష్(నగరి), కార్యదర్శులుగా పీ.సునీత(తిరుపతి), గిరిబాబు(చిత్తూరు), లోకేష్(పలమనేరు), బుబాలన్(నగరి), ఈసీ మెంబర్లుగా నలుగురిని నియమించారు.

ఆర్టీఐ విభాగం

జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ప్రభాకర్‌రెడ్డి(తిరుపతి), కృష్ణరెడ్డి(జీడీనెల్లూరు), ట.గంగధర్(నగరి), బీ.సుధాకర్, శ్రీరాములు(చంద్రగిరి), కార్యదర్శులుగా మురళి(తిరుపతి), లోకనాథరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి(జీడీనెల్లూరు), దినేష్(చిత్తూరు), వెంకటరత్నం(పలమనేరు), రాగేష్(నగరి), మురళీకృష్ణ(చంద్రగిరి), ఈసీ మెంబర్లుగా 17 మందిని నియమించారు.

మైనారిటీ విభాగం

జిల్లా ఉపాధ్యక్షులుగా పుంగనూరుకు చెందిన మస్తాన్‌సయ్యద్, నగరి నుంచి జలభాయ్, తిరుపతి నుంచి చాన్‌బాషా, శ్రీకాళహస్తి నుంచి జి.షేక్‌జుమ్లాషా, ప్రధాన కార్యదర్శులుగా చిత్తూరు నుంచి మహమ్మద్ యాయాజ్ హుస్సేన్, జీడీనెల్లూరు నుంచి తౌకిరీఖాన్, చిత్తూరు నుంచి జైనులాబిద్దీన్, తిరుపతి నుంచి గపూర్, కార్యదర్శులుగా పుంగనూరు నుంచి మునీర్‌ఖాన్, చిత్తూరు నుంచి సుల్తానాబేగం, పలమనేరు నుంచి షమీర్, జీడీనెల్లూరు నుంచి గాఫోర్, కుప్పం నుంచి ఖలీల్, అబ్దుల్ లతీష్, చంద్రగిరి నుంచి ఇర్షాద్, తిరుపతి నుంచి సలీంబాషా, ఈసీ మెంబర్లుగా పుంగనూరు నుంచి షేర్‌ఖాన్, మస్తాన్‌వాలి, డీకేంజియా, షేక్ఇమ్రాన్, అస్లాంబాషా, ఖలీల్, చిత్తూరు నుంచి ఆరీఫ్, పలమనేరు నుంచి థబ్రేజ్, జీడీనెల్లూరు నుంచి అమీన్, సత్యవేడు నుంచి ఎసక్, ఇస్మాయిల్, శ్రీకాళహస్తి నుంచి షేక్‌బాబు, సయ్యద్‌కరీముల్లా, షేక్ అజీబాషా, తిరుపతి నుంచి మహబూబ్ బాషా, కుప్పం నుంచి గౌస్‌బేగ్, చంద్రగిరి నుంచి ఖాజాపీర్, రషీద్, వై.రఫిక్‌బాషా, నాగూర్‌బాషాలు ఉన్నారు.

ఎస్సీ సెల్

జిల్లా ఉపాధ్యక్షులుగా పూతలపట్టు నుంచి జయశంకర్, నగరి నుంచి ఆనంద్, కుప్పం నుంచి సుగుణప్ప, ప్రధాన కార్యదర్శులుగా తిరుపతి నుంచి జస్టిన్ అజయ్ రాజ్, బీ.శ్రీనివాసులు, జీడీనెల్లూరు నుంచి శేషాద్రి, చిత్తూరు నుంచి లక్ష్మణస్వామి, నగరి నుంచి ఎస్.సుబ్రమణ్యం, పూతలపట్టు నుంచి దేవరాజులు, చంద్రగిరి నుంచి ఎం.వాసు, పుంగనూరు నుంచి మునిరత్నం, కార్యదర్శులుగా జీడీనెల్లూరు నుంచి మణివణ్ణన్, చిత్తూరు నుంచి రాజేంద్రన్, పలమనేరు నుంచి ఆంజనేయులు, నగరి నుంచి అరుణచలం, పుంగనూరు నుంచి రవి కుమార్, కుప్పం నుంచి వెంకటప్ప, సత్యవేడు నుంచి శేఖర్, ఈసీ మెంబర్లుగా తిరుపతి నుంచి టీ.శివకుమార్, టీ.వంశీ, జీడీనెల్లూరు నుంచి మణి, చిత్తూరు నంంచి సురేష్, పలమనేరు నుంచి నాగరాజు, పుంగనూరు నుంచి జయరామ్, సీతాపతి, కుప్పం నుంచి చిన్నతంబి, సత్యవేడు నుంచి రమణయ్య, చంద్రగిరి నుంచి మహదేవ్, సత్యవేడు నుంచి గోవిందం, దేశప్ప, ఈశ్వరయ్య, శ్రీకాళహస్తి నుంచి మహదేవ్, పీ.ఆనందరావు, పూతలపట్టు నుంచి టీ.పరదేశి, చంద్రగిరి నుంచి ఏకాంబరం, సురేష్‌బాబు, రంగయ్య, రామకృష్ణయ్య, దేవేంద్ర, నాగరాజు, సత్యవేడు నుంచి ప్రతాప్ ఉన్నారు.

డాక్టర్ల విభాగం

ఉపాధ్యక్షులుగా డాక్టర్ జనార్దన్‌రాజు(తిరుపతి), డాక్టర్ శివకుమార్‌రెడ్డి(తిరుపతి), ప్రధాన కార్యదర్శులుగా డాక్టర్ చందన(తిరుపతి), డాక్టర్ పృథ్వీరాజు(జీడీనెల్లూరు), డాక్టర్ రాజేష(చంద్రగిరి), డాక్టర్ ప్రదీప్‌కుమార్(తిరుపతి), డాక్టర్ ఢిల్లీప్రసాద్(చిత్తూరు), చంద్రశేఖర్ రెడ్డి(పలమనేరు), డాక్టర్ రాజేష్‌రెడ్డి(శ్రీకాళహస్తి), డాక్టర్ రాజేష్(సత్యవేడు), డాక్టర్ సురేష్‌రెడ్డి(శ్రీకాళహస్తి), ఈసీ మెంబర్లుగా డాక్టర్ లియఖత్, డాక్టర్ జనార్దన్‌రాజు, డాక్టర్ ధనంజయ్‌రెడ్డి ఉన్నారు.

పంచాయతీరాజ్

జిల్లా ఉపాధ్యక్షులుగా కమలాకర్‌రెడ్డి(పుంగనూరు), రమేష్‌బాబు(చిత్తూరు), ప్రధాన కార్యదర్శులుగా ప్రసాద్‌బాబు(చిత్తూరు), ధనంజయ్‌వర్మ(జీడీనెల్లూరు), సుధాకర్‌రెడ్డి(నగరి), దామోదార్(పుంగనూరు), దుర్వాసులురెడ్డి(పూతలపట్టు), శ్రీరాములుగౌడ్, రంగప్పగౌడ్(కుప్పం), యతీశ్వర్‌రెడ్డి, మహేంద్రరెడ్డి(చంద్రగిరి), కార్యదర్శులుగా పరంధామరెడ్డి(చంద్రగిరి), సురేంద్ర బాబు(చిత్తూరు), మల్లీశ్వరరెడ్డి(పలమనేరు), గోవిందయ్య(జీడీనెల్లూరు), సి.ప్రసాద్‌రాజు(నగరి), నిరంజన్‌కుమార్‌రెడ్డి, రవిచంద్రరెడ్డి(పుంగనూరు), శంకర్‌రెడ్డి (చంద్రగిరి), 17 మందిని ఈసీ మెంబర్లను నియమించారు.

ప్రచార విభాగం

ఉపాధ్యక్షులుగా ఎ.సూరి(పుంగనూరు), ఎస్.నాగేంద్ర(తిరుపతి), సుధాకర్, యోగానందరెడ్డి(చంద్రగిరి), ప్రధాన కార్యదర్శులుగా యశోదమ్మ(జీడీనెల్లూరు), నరసింహమూర్తి(పుంగనూరు), రామచంద్రరెడ్డి(నగరి), మధుసూదన్‌నాయుడు(తిరుపతి), కార్యదర్శులుగా శరన్‌కుమార్(చిత్తూరు), మాకయ్య(పలమనేరు), భువనేశ్వరి(జీడీనెల్లూరు), బాబురెడ్డి(నగరి), కృష్ణవంశీ(తిరుపతి), ఈసీ మెంబర్లు 17 మందిని నియమించారు.

14న నేషనల్ అప్రెంటీస్ మేళా

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 14న నేషనల్ అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రరెడ్డి తెలిపారు. ప్రముఖ కంపెనీల్లో ఉన్న అప్రెంటీస్ షిప్ ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 14న ఉదయం 9 గంటలకు నిర్వహించే ఈ మేళాలో ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో శిక్షణ పూర్తి చేసి ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు www.apreticeshipindia.gov.inలో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

వైద్య అధ్యాపకులకు శిక్షణ

తిరుపతి తుడా : ఎస్వీ వైద్య కళాశాల మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం, తమిళనాడు వేలూరు సీఎంసీ వైద్య కళాశాల అబ్జర్వర్స్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే బేసిక్ కోర్స్ ఇన్ మెడికల్ ఎడ్యుకేషన్ అనే అంశంపై వైద్య అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవిప్రభు మాట్లాడుతూ.. నేషనల్ మెడికల్ కమిషన్ ఆదేశాల మేరకు వైద్య అధ్యాపకులకు వైద్య విద్య బోధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలు గురించి, నూతన వైద్య విద్య బోధనా పద్ధతులపై మూడు రోజుల పాటు శిక్షణ ఉంటుందని, ఇది అధ్యాపకులకు ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జె రాధ, అకాడమిక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కిరీటి, వేలూరు సీఎంసీ వైద్యులు డాక్టర్ మీనురేఖ, డాక్టర్ శోభన రాజన్, వైద్య అధ్యాపకులు పాల్గొన్నారు.

లాఠీ కాఠిన్యం..
రక్తమోడినా తరగని అభిమానం

- అభిమాననేత కోసం వెళ్లిన అతడిపై లాఠీ చార్జ్
- తలపగిలి రక్తం కారుతున్నా లెక్క చేయని వైనం
- పోలీసుల దుశ్చర్యపై అధినేత ఆగ్రహం



పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో తీవ్రంగా గాయపడిన శశిధర్ రెడ్డి



ఇటీవల జరిగిన ఓ సమావేశంలో పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన శశిధర్‌రెడ్డి

సాక్షి, టాస్క్‌ఫోర్స్: తిరుపతి రూరల్ మండలం లింగేశ్వరనగర్ పంచాయతీకి చెందిన రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి శశిధర్‌రెడ్డికి వైఎస్సార్ అన్నా.. ఆ కుటుంబమన్నా అతనికి ప్రాణం.. మహానేత రాజశేఖరరెడ్డి జయంతి అయినా.. వర్ధంతి అయినా.. పది మందికీ అన్నం పెడతాడు; రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకుంటాడు.. జననేత జగనన్న అంటే అతనికి మహాఇష్టం.. రాజన్న బిడ్డగానే కాదు.. తన అభిమాన నాయకునిగా గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న అతడు అభిమాననేత పర్యటనకు ఉత్సాహంగా వెళ్లాడు. అయితే అడుగడుగునా పోలీసుల అవరోధాలు, ఆంక్షలు అధిగమించి వెళ్లిన అతడిపై పోలీసులు తమ ప్రతాపం చూపారు. లాఠీచార్జ్ చేసి తల పగగొట్టారు. వివరాలు..మామిడి రైతుల కష్టాలు తెలుసుకుని గిట్టుబాటు ధర కల్పించలేని ప్రభుత్వాన్ని నిలదీయడానికి బంగారుపాళెంకు బుధవారం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వస్తున్నారని తెలుసుకుని శశిధర్‌రెడ్డి అక్కడికి వెళ్లాడు. ఉదయం 5 గంటలకే తిరుపతి నుంచి బయలుదేరి పోలీసుల ఆంక్షలన్నీ అధిగమించి బంగారుపాళెం వెళ్లిన శశిధర్‌రెడ్డి అక్కడకు వచ్చిన వేలాది మంది జనంలో ఒక్కడిగా జగనన్న రాక కోసం వేచి చూస్తున్నాడు. ఇంతలో జగనన్న కాన్వాయ్ వస్తుండగా జనం తోపులాటలో తాను దగ్గరకు వెళ్లి కళ్లారా జగనన్నను చూడాలని తపించాడు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు తమ చేతిలోని లాఠీలకు పనిచెప్పారు. రాక్షసత్వంగా వ్యవహరించి తలపై లాఠీలతో బలంగా కొట్టారు. ఆ లాఠీ దెబ్బకు తలపగిలిన శశిధర్‌రెడ్డి ముఖంపై రక్తం కారుతున్నా లెక్క చేయకుండా అలాగే ముందుకొచ్చాడు.. ఇది చూసి జగనన్న చలించిపోయారు. కాన్వాయ్ దిగి అతని వద్దకు వచ్చే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. గాయపడ్డ శశిధర్‌రెడ్డిని దగ్గరకు తీసుకుని తలకు తగిలిన గాయం చూసి మరింత ఆవేదనతో పోలీసుల తీరుపై అక్కడే ఉన్న ఎస్పీ మణికంఠ చందోలుపై మండిపడ్డాడు. తన కోసం వచ్చిన కార్యకర్తల తలలు పగలగొట్టడమేమిటని ప్రశ్నించారు. అనంతరం శశిధర్‌రెడ్డిని ఆసుపత్రికి తరలించాలని స్థానిక నేతలకు సూచించారు. శశిధర్‌రెడ్డి కూడా తన అభిమాన నాయకున్ని చూశానన్న ఆనందంలో తలకు తగిలిన గాయాన్ని లెక్క చేయకపోవడం విశేషం! ఆ తరువాత కొంత సేపటికి అక్కడే ఉన్న అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స అనంతరం అక్కడ నుంచి తిరుపతికి చేరుకున్నాడు.

విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్సు ప్రారంభం



జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పలు విభాగాల డీన్‌లు

తిరుపతి సిటీ: జాతీయ సంస్కృత వర్సిటీలో పలు పీజీ కోర్సుల్లో నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు వారం రోజుల పాటు నిర్వహించనున్న బ్రిడ్జ్ కోర్సును బుధవారం ప్రారంభించారు. వర్సిటీలోని చెలికాని అన్నారావు భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అకడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా, స్కూల్ ఆఫ్ దర్శన్ డీన్ ప్రొఫెసర్ విష్ణుభట్టాచార్యులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా పీజీ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు సంస్కృత భాషతోపాటు అందులో శాస్త్రీయ అంశాలు, శాస్త్రాల సమగ్ర జ్ఞానాన్ని బ్రిడ్జ్ కోర్సులో అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పంకజ్ కుమార్ వ్యాస్, సహాయక ఆచార్యులు డాక్టర్ యశస్వి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా వీసీ కాన్ఫరెన్స్‌లో ఎన్ఎస్‌యూ వీసీ

తిరుపతి సిటీ : కర్ణాటకలోని ముద్దెనహళి, సత్యగ్రామ, సత్యసాయి ప్రేమామృతం వేదికగా జరిగిన ఆల్ ఇండియా వైస్ ఛాన్సలర్స్ కాన్ఫరెన్స్‌లో జాతీయ సంస్కృత వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు. భారత్ విశ్వగురువుగా వెలుగొందేందుకు తీసుకోవాల్సిన నూతన సంస్కరణలు, రీసెర్చ్ ఇన్నోవేషన్స్ ప్రోత్సహించడం, వర్సిటీల బలోపేతం తదితర అంశాలపై ఈ కాన్ఫరెన్స్‌లో విస్తృతంగా చర్చించారు.

13న ఐఐటీలో కామన్ ఇంకుబేషన్ సెంటర్

ఏర్పేడు : ఏర్పేడు సమీపంలోని తిరుపతి ఐఐటీలో ఈ నెల 13న కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ చేతుల మీదుగా కామన్ ఇంకుబేషన్ సెంటర్ ప్రారంభించనున్నట్లు ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ కేఎన్ సత్యనారాయణ తెలిపారు. కేంద్ర మంత్రితో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి భరత్ ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

ఫెలోషిప్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి సిటీ: మహిళా వర్సిటీలోని ఏపీఎస్‌హెచ్‌సీ-ఐసీ ప్రాజెక్ట్‌లో భాగంగా మహిళా వర్సిటీ, ఐజర్, ఐఐటీ, ద్రవిడియన్ వర్సిటీల్లో బయోడైవర్సిటీ రిజిస్టర్ల సృష్టి - జీవ వైవిధ్య పరిరక్షణ అనే అంశంపై పని చేయడానికి తాత్కాలిక ప్రాతిపదికన ప్రాజెక్ట్ ఫెలోషిప్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పరిశోధన ప్రాజెక్ట్ హెడ్ ప్రొఫెసర్ ఎండీ మమత ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్‌లో యూజీ పూర్తి చేసి జీవ వైవిధ్య పరిరక్షణ, నమూనాసేకరణలో అనుభవం ఉన్న మహిళా, పురుషులు ఈ పోస్టుకు అర్హులని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 13లోపు దరఖాస్తు చేసుకోవాలని, 14న ఇంటర్వ్యూలు ఉంటాయని తెలియజేశారు. మరిన్ని వివరాలకు మహిళా వర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

జగన్ జనాదరణను అడ్డుకోలేరు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి

తిరుపతి కల్చరల్ : పంటకు గిట్టుబాటు ధరల్లేక అల్లాడుతూ తీవ్రంగా నష్టపోతున్న మామిడి రైతులను పరామర్శించేందుకు చిత్తూరు జిల్లాలోని బంగారుపాళెం వచ్చిన మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పర్యటనలో పోలీసులు అడుగడుగునా అడ్డుకునే చర్యలు రెడ్‌బుక్ రాజ్యాంగానికి నిదర్శనమని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం సాయంత్రం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నష్టపోతున్న మామిడి రైతుల పరామర్శకు మాజీ సీఎం మార్కెట్ యార్డుకు రావడం నేరమా అని ఆయన ప్రశ్నించారు. పర్యటనలో ఎక్కడికక్కడ వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు రాకుండా అడ్డుకోవడమే కాక వారిని దూర ప్రాంతాలకు తరలించి నిర్బంధించడం దుర్మార్గ చర్య అన్నారు. పోలీసులు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ ఎక్కడికక్కడ నిర్బంధాలకు పూనుకోవడం దారుణమన్నారు. వైఎస్సార్ సీపీ రైతు సంఘం నేతగా తనతో మరో 30 మందిని జగన్ పర్యటనకు వెళ్లకుండా అడ్డుకొని నిర్బంధించడమే కాక కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వకుండా వ్యవహరించడం చూస్తే పోలీసులు కూటమి ప్రభుత్వం తొత్తులుగా వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతోందన్నారు. జగన్ పర్యటనకు వెళ్తే కేసులు పెడతామని, రౌడీషీట్ పెడతామని స్వేచ్ఛను హరించేలా పోలీసులు వ్యవహరించారన్నారు. బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి ఒక అవివేకని విమర్శించారు. కర్ణాటకలో కేంద్ర మంత్రి కేంద్ర సహకారంతో మామిడి కిలో రూ.16 కల్పిస్తే ఆంధ్రాలోని మామిడి రైతులు నష్టపోతున్నా నోరు మెదపక, శ్రీవారి దర్శనాలే ప్రరమావధిగా వ్యవహరించే బీజేపీ నేత పసలేని విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో వైఎస్ ఆర్‌సీపీ నేతలు వెంకటేష్‌రెడ్డి, కె.వెంకటాచలం పాల్గొన్నారు.